# సంక్షిప్త హజ్జ్ గైడ్

## హజ్జ్ రకాలు

1) హజ్జ్ తమత్తు: ముందు ఉమ్రా తర్వాత హజ్జ్ - హజ్జ్ విధానాల్లో ఉత్తమయినది.

2) హజ్జ్ ఇఫ్రాద్: కేవలం హజ్జ్

3) హజ్జ్ ఖిరాన్: ఉమ్రా మరియు హజ్జ్ కలిపి చేయడం.




## హజ్జ్ ఆదేశాలు

**ఇహ్రామ్ - సంకల్పం**

స్నానమాచరించాలి. సువాసన పూసుకోవాలి. ఆ తర్వాత ఇహ్రామ్ దుస్తులు ధరించాలి. ఆనక రెండు రకాతుల నమాజు చేయాలి.

**తల్బియా**

తల్బియా తర్వాత ముతమత్తి: 'లబ్బైక్ అల్లాహుమ్మ బిల్ ఉమ్రతి' అనాలి.
ఖారిస్ 'లబ్బైక్ అల్లాహుమ్మ బిల్ హజ్జి వల్ ఉమ్రతి' అనాలి.
ముఫ్రిద్ 'లబ్బైక్ అల్లాహుమ్మ హజ్జన్' అనాలి.

**తవాఫ్**

మస్జిదె హరామ్‌లో ప్రవేశించాక మొదట చేయాల్సిన పని తవాఫ్. తర్వాత రెండు రకాతుల నమాజు.

**సయీ**

ముతమత్తి సయీ చేయాలి. ఖారిస్ మరియు ముఫ్రిద్ సయీని వాయిదా వేసుకోవచ్చు. ముతమత్తి సయీ తర్వాత హల్క్ చేసుకోవాలి. అలా అతని ఉమ్రా పూర్తవుతుంది. ఇక అతనిపై ఇహ్రామ్ నిబంధనలు ఉండవు. అయితే ఖారిస్ మరియు ముఫ్రిద్ హల్క్ చేయరు. ఇహ్రామ్‌ను అలానే హజ్జ్ అయ్యేంత వరకూ కొనసాగిస్తారు. ముతమత్తి జిల్‌హిజ్జా 8వ తేదీ హజ్జ్ కోసం 'లబ్బైక్ అల్లాహుమ్మ హజ్జన్' అంటూ సంకల్పం చేసుకోవాలి.

**మినా వైపు**

హాజీ మినాకు బయలు దేరతాడు. అక్కడికెళ్లి జుహ్ర్, అస్ర్, మగ్రిబ్, ఇషా, ఫజ్ర్ నమాజులు చేసుకోవాలి.

**అరఫాత్ వైపు**

జిల్‌హిజ్జా 9వ తేదీ సూర్యోదయం తర్వాత హాజీ అరఫా వైపునకు బయలుదేరాలి. సూర్యా స్తమయం వరకు అక్కడే అల్లాహ్ స్మరణలో, ప్రార్థనల్లో, దుఆలో గడపాలి.

**ముజ్దలిఫా వైపు**

సూర్యాస్తమయం తర్వాత హాజీ ముజ్దలిఫా వైపునకు బయలుదేరాలి. అక్కడ రాత్రి బస చేయాలి.

**మినా వైపు**

10వ తేదీ సూర్యోదయానికి ముందు హాజీ మినా వైపునకు బయలుదేరాలి. అక్కడికెళ్లి జమ్రతుల్ ఉఖ్బాపై రాళ్ళు రువ్వాలి.

**ఖుర్బానీ**

ఆ తర్వాత హాజీ (ఖారిస్ ముతమత్తి) హజ్జ్ కోసం తీసుకు వచ్చిన తన జంతువును జిబహ్ చేయాలి. అందరూ (ఖారిస్,ముతమత్తి, ముఫ్రిద్) క్షవరంగానీ, వెంట్రుకల్ని కత్తిరించడం గాని చేయాలి. స్నామాచరించి బట్టలు మార్చుకోవచ్చు. ఇవి పుర్తయ్యాయంటే, భార్యతో సంభోగం తప్ప అన్ని నిబంధనలు తొలుగుతాయి.

**మక్కా వైపు**

హాజీ మక్కాకు తరలి రావాలి. హజ్జ్‌కి సంబంధించిన తవాఫ్, మరియు సయీ పూర్తి చేసుకోవాలి. తవాఫ్ మరియు సయీ తర్వాత మినా మైదానికి చేరుకొని అక్కడ 11, 12 తేదీలు గడపాలి. 12వ తేదీ మూడు జమరాత్‌లపై కంకర్రాళ్లు రువ్వాక అతనిపై ఉన్న నిషేధితాలన్నీ తొలగిపోతాయి.

**తవాఫ్ విదా - వీడ్కోలు తవాఫ్**

హాజీ మక్కా నుండి తన స్వదేశానికి తిరిగి వేళ్ళాలనుకుంటే వీడ్కోలు తవాఫ్ చేయకుండా బయలుదేరకూడదు.

హాజీ మదీనాకెళ్ళి మస్జిదె నబవీని సందర్శించుకోవడం


لجنة الدعوة الإلكترونية
EDC E-Da'wah Committee
www.edc.org.kw
New Muslim
www.new-muslims.info/tel
NewMuslimTelugu
NewMuslimsTel
NewMuslimsTelugu